# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 221 | వరంగల్ | మంగళవారం, 26 మే 2026 | పేజీలు : 02





# గ్రామీణ ప్రేమ కథతో 'సింగల్ రాజు'

## వేణు ఉడుగుల చేతుల మీదుగా 'సింగిల్ రాజు' టైటిల్, గ్లిమ్స్ విడుదల



పాలకుర్తి వాణి, హైదరాబాద్: టాలీవుడ్‌లో మరో అందమైన గ్రామీణ ప్రేమకథ ప్రేక్షకుల ముందుకు రానుంది. విశ్వస్, మౌనిక, దివ్య ప్రధాన పాత్రల్లో, ఎస్.ఎస్. వర్మ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'సింగిల్ రాజు'. విభిన్నమైన టైటిల్‌తో ఇప్పటికే ఆసక్తి రేకెత్తిస్తున్న ఈ సినిమా టైటిల్ పోస్టర్, గ్లిమ్స్ విడుదల కార్యక్రమం హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి దర్శకుడు, నిర్మాత వేణు ఉడుగుల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన చేతుల మీదుగా 'సింగిల్ రాజు' టైటిల్ పోస్టర్‌తో పాటు గ్లిమ్స్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వేణు ఉడుగుల మాట్లాడుతూ.. "ఎస్.ఎస్. వర్మ, విశ్వస్ ఇద్దరూ నాకు ఎంతో ఇష్టం. ఈ సినిమా కథ వినగానే చాలా ఇంట్రస్టింగ్‌గా అనిపించింది. ఎంతో ధృడ సంకల్పంతో ఈ సినిమాను ప్రారంభించారు. చాలా బాగా తెరకెక్కిస్తున్నారు. చిత్ర యూనిట్ మొత్తం మంచి కష్టపడి పనిచేస్తోంది. ఈ సినిమా పెద్ద విజయాన్ని అందుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని తెలిపారు.దర్శకుడు ఎస్.ఎస్. వర్మ మాట్లాడుతూ.. "వేణు ఉడుగుల అన్న సపోర్ట్ లేకపోతే ఈ సినిమా సాధ్యమయ్యేది కాదు. ఈ సినిమా కోసం నాకంటే ఎక్కువగా మా అమ్మానాన్నలు కష్టపడ్డారు. ప్రేక్షకులను తప్పకుండా అలరించే మంచి ఎంటర్‌టైనర్‌గా 'సింగిల్ రాజు' నిలుస్తుందనే నమ్మకం ఉంది" అన్నారు.హీరో విశ్వస్ మాట్లాడుతూ.. "దర్శకుడు ఎస్.ఎస్. వర్మ మేము ఎంతో ఫ్యాషన్ తో చేస్తున్న సినిమా. విలేజ్ లో షూటింగ్ జరుగుతున్నప్పుడు అక్కడ అందరూ సపోర్ట్ చేశారు. మా సినిమాను ప్రతి ఒక్కరు ఆదరించాలని కోరుకుంటున్నాం." అని అన్నారు.హీరోయిన్లు మౌనిక, దివ్య మాట్లాడుతూ.. మా సినిమా అందరికి నచ్చుతుందనే నమ్మకం ఉంది. విలేజ్ బ్యాక్ గ్రౌండ్ లో జరిగే కథలో అన్ని ఎలిమెంట్స్ ఉంటాయి. డైరెక్టర్ కు థాంక్స్. టీమ్ అందరూ



సపోర్ట్ చేశారు. అని అన్నారు.టైటిల్ లోగోలో కనిపిస్తున్న 'బ్రోకెన్ హార్ట్' ఎమోజీని బట్టి ఈ చిత్రం యూత్‌ఫుల్ లవ్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్నట్టు తెలుస్తోంది. గ్రామీణ నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటికే ఆసక్తి నెలకొంది. త్వరలోనే నటీనటులు, ఇతర విశేషాలను చిత్ర బృందం అధికారికంగా ప్రకటించనుంది.సాంకేతిక విభాగం: దర్శకత్వం: ఎస్.ఎస్. వర్మ పాటలు: గోరటి వెంకన్న, మిట్టపల్లి సురేందర్, ఛాయాగ్రహణం: సాయితేజ కుందారపు, నితీష్, ఎడిటింగ్: యునిక్ బొజ్జపల్లి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: రాఘవేందర్ వర్మ, ీఈఓ: శివ వర్మ సుంకరి, క్రియేటివ్ పబ్లిసిటీ: గణేష్ రత్నం, పీఆర్‌వో & డిజిటల్ : మమత రెడ్డి కాసం, అశోక్ దయ్యాల.




WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745




# ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

■ **సంక్షేమ కమిటీ వినతి**

పాలకుర్తి వాణి, జనగామ : తెలంగాణ ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ జనగామ డిపో మేనేజర్ కు, జనగామ జిల్లా కలెక్టర్ కు ప్రతి నిధి బృందం వినతి పత్రం సమర్పించారు. ఆర్పిఎస్-2017 అమలు, పెండింగ్ బకాయిల చెల్లింపు, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, పీఎఫ్, డీడీ బకాయిలు తదితర అంశాలను ఈ వినతి పత్రం లో ప్రస్తావించారు. రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది విశ్రాంత ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కమిటీ ప్రతినిధులు పేర్కొన్నారు. 2017 వేతన సవరణకు సంబంధించిన ప్రయోజనాలు ఇప్పటికీ పూర్తిగా అందలేదని, ప్రభుత్వం వెంటనే ప్రత్యేక దృష్టి సారించి పెండింగ్ చెల్లింపులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఉద్యోగులకు రావాల్సిన పీఎఫ్, డీడీ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ బకాయిలను ఆలస్యం చేయకుండా చెల్లించాలని కోరారు. విశ్రాంత ఉద్యోగులు వృద్ధాప్యంలో ఇబ్బందులు పడుతున్నందున ప్రభుత్వం మానవతా దృక్పథంతో స్పందించాలని చేస్తున్నట్లు విజ్ఞప్తి చేశారు. వినతి పత్రాన్ని తెలంగాణ ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ కమిటీ



జనగామ డిపో పరిధి నాయకులు ముస్త్యాల ముత్తయ్య. జి. యాకయ్య, ఎస్ బి ఎన్ రాజు, ఇ ఆర్ రెడ్డి, డి ఉపచారి, టి. ఆర్. చందర్, బి. నరసింహులు, యు ఎన్. రెడ్డి, ఆర్. రాజేశం, ఎం డి షాబుద్దీన్, ఎల్ ప్రతాప్, ఏ ఎస్ ఎం రెడ్డి. డి కె మూర్తి, ఎం. బాలరాజు తదితర 35 మంది ప్రతినిధులు, నాయకులు పాల్గొని వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా కొద్ది సేపు డిపో గేటు వద్ద తమకు న్యాయం చేయాలని కోర్టు ధర్నా నిర్వహించి అనంతరం డిపో మేనేజర్ స్వాతి నీ కలిసి ఆమెకు వినతి పత్రం సమర్పించారు.

# 30న హమాలీ రాష్ట్ర మహాసభలు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండల కేంద్రంలో హోల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు, నాల్గవ రాష్ట్ర మహాసభల కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు సోమన్న పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 30న జనగామలో హోల్ హమాలి వర్కర్ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు పెండ్లి భాస్కర్, తోటరాజు, పరశురాములు, ఏ సమ్మయ్య, కత్తుల అశోక్, దండిగా పెద్దపురం, రాచర్ల రాజు, సారయ్య,ఉప్పలయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.





## విజయ్ కుటుంబానికి పరామర్శ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పట్టణ కేంద్రానికి చెందిన కామారపు విజయ్ వడదెబ్బతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న తెలంగాణ మహిళా కమిషన్ సభ్యురాలు చిట్యాల శ్వేత విజయ్ పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు వారి వెంట కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

# నక్సల్బరీ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** నక్సల్బరీ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్‌రాజా పిలుపునిచ్చారు. సోమవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ ఆధ్వర్యంలో నక్సల్బరీ పోరాట అమరుల స్మారక దినాన్ని పాటించారు.ఆ చారిత్రిక ఉద్యమంలో మరణించిన అమరవీరులకు ముందుగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా, జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య మాట్లాడారు. 1967 మే నెలలో పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని డార్జిలింగ్ జిల్లాలో నక్సల్బరీ గ్రామంలో చారిత్రాత్మక సాయిధ రైతాంగ తిరుగుబాటు ఉద్యమం కామ్రేడ్ చారు మజుందార్ నాయకత్వంలో ప్రారంభమైందని తెలిపారు. ఆనాటి ప్రభుత్వం రైతాంగ ఉద్యమాన్ని క్రూరంగా అణచి వేసిందని ఫలితంగా రైతులు కూలీలు చిన్నారులు ఆ ఉద్యమంలో అమరత్వం పొందారని గుర్తు చేశారు. ఆ పోరాటం దేశవ్యాప్తంగా విస్తరించి సిపిఐ (ఎంఎల్) ఉద్యమంగా రూపుదిద్దుతుందని వారు అన్నారు. నక్సల్బరీ ఉద్యమం గ్రామీణ పేద రైతుల హక్కుల కోసం డిమాండ్ చేసిందని,



వసంత మేఘ గర్జనగా పేరొందిందని అన్నారు. ప్రశ్నించే శక్తులను అర్బన్ నక్సల్ పేరుతో వేధిస్తున్నారని, ఉపా లాంటి నల్ల చట్టాలను ప్రయోగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక రైతు విద్యార్థి యువజన మహిళల హక్కుల కోసం నక్సల్ బరి పోరాటం అందించిన ఉద్యమస్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. పార్టీ మండల కార్యదర్శి కొనకటి కళింగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు అనంతోజు రజిత, జిల్లా నాయకులు జీడి సోమయ్య, తూర్పాటి సారయ్య, గాయాల బాబు, గ్యార రాజు, పెద్ది రాహుల్, తదితరులు పాల్గొన్నారు.




## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలసిన

# బత్తుల రమేష్ బాబు కార్యవర్గం

■ **డీలర్ల సమస్యలపైన కూలంకషంగా చర్చించి**

■ **వినతి పత్రం సమర్పించిన కార్యవర్గం బృందం**

**పాలకుర్తి వాణి, హైదరాబాద్:** రేషన్ డీలర్ల ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి దృష్టికి రాష్ట్ర అధ్యక్షులు బత్తుల రమేష్ బాబు కార్యవర్గ బృందం తీసుకువెళ్లారు. నారాయణ పేట జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, రాష్ట్ర అనిమల్ హస్బెండరీ& యువజన సర్వీసుల శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి గకి నారాయణపేట లో డీలర్ల సమస్యలు విన్నవించగా రాష్ట్ర అధ్యక్షులు బత్తుల రమేష్ కార్యవర్గాన్ని సెక్రటేరియట్ కు ఆహ్వానించిన మేరకు సెక్రటేరియట్ కు వెళ్లి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని, శ్రీహరి ని, ఆది శ్రీనివాస్ ని కలసి డీలర్ల సమస్యలని వెంటనే పరిష్కరించగలరని కోరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో రేషన్ డీలర్లకు హామీ ఇచ్చిన నెలకు రూ.5,000/గౌరవ వేతనం, కమిషన్ పెంపును తక్షణమే అమలు చేయాలని కోరారు. సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన తర్వాత రేషన్ షాపుల్లో నిల్వగా మిగిలిపోయిన దొడ్డు బియ్యం సుమారు 15 నెలలుగా గోదాములు, షాపుల్లో ఉండిపోవడం వల్ల పురుగు పట్టి నాణ్యత, బరువు కోల్పోయి సన్నబియ్యం పైన ప్రభావం పడుతున్నందున వెంటనే వాపసు తీసుకుని గోదాములలో నిలువ చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం మాకు చెల్లిస్తున్న కమీషన్ డబ్బులను కేంద్ర, రాష్ట్ర కమీషన్ లు అని వేర్వేరుగా కాకుండా ఒకేసారి చెల్లించాలని అన్నారు. న్యాయమైన సమస్యలను మానవీయ దృక్పథంతో పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని మినిస్టర్ ఉత్తమ్ ని ప్రధానంగా అభ్యర్థించడం జరిగిందని బత్తుల రమేష్ బాబు తెలిపారు.వీలైనంత త్వరలో కొన్ని సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి తెలిపారని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డిమల్ల హన్మాండ్లు, రాష్ట్ర ముఖ్య సలహాదారులు నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు Md. సాదిక్ పాష, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బల్లి శ్రీనివాస్, నారాయణ పేట జిల్లా అధ్యక్షులు సిరా చంద్ర శేఖర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పులిమామిడి సువర్ణ లక్ష్మీనారాయణ, వనపర్తి జిల్లా అధ్యక్షులు బచ్చు రాము, రాష్ట్ర కార్యవర్గం ప్రతినిధులు&జిల్లా ప్రధాన కార్యదర్శులు చిలగాని జ్యోతి మోహన్, జానకి రామ్, యెలగని భాను చందర్, తోట సమ్మయ్య, వెంకన్న, బత్తుల మహేష్, నారాయణ పేట జిల్లా సంఘం కార్యవర్గ ప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీశారదా స్వరలహరిలో 'శ్యామల' రికార్డు

**జనగామ, పాలకుర్తి వాణి :** జనగామ పట్టణంలో జరిగిన శ్రీశారదా స్వరలహరి సంగీత విభావరిలో ఏకదాటిగా 85 పాటలు పాడి రికార్డు సృష్టించారు ప్రముఖ గాయని గొర్తి శ్యామల ప్రసాద్. బెంగళూరు బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచ్ మేజర్గా పనిచేస్తున్న ఆమె.. పాటలు పాడడం తన ప్రవృత్తిని మార్చుకుని ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో జనగామలోని గౌతం మోడల్ స్కూల్లో శ్రీశారదా స్వరలహరి ఆధ్వర్యంలో నిర్వహించిన నెలవారి సంగీత విభావరిలో శ్యామల పాల్గొన్నారు. సంస్థలోని దాదాపు 12 మంది గాయకులతో కలిసి ఆమె ఉదయం 10 నుంచి సాయంత్రం 7 గంటల వరకు ఏకదాటిగా 85 పాటలు (యుగల గీతాలు) పాడి రికార్డు సృష్టించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు శ్రీ బాష్యం విష్ణుచరణ్ మాట్లాడుతూ సింగర్ శ్యామల గాన మాధుర్యాన్ని ప్రశంసించారు. ఆమె ఎంతో ఓపికతో ఉదయం నుంచి సాయంత్రం వరకు పాటలు పాడడం సామాన్య విషయం కాదని, దాని వెనుక ఎంతో కఠోర దీక్ష ఉందని కొయాడారు. కార్యక్రమంలో సంస్థ ముఖ్య సలహాదారు ఎం .సురేందర్ రెడ్డి, కార్యదర్శి అరవించారి, కోశాధికారి జి.వి. ఎస్ గిరి, సభ్యులు గొర్తి దుర్గా ప్రసాద్, పోతు అనిల్ బాబు,



రాజ్ కుమార, కొండ శ్రీనివాస్, సరిత, సందెల రమేశ్, వీరస్వామి, వేణుమాదవ్, వెంకటేశ్వర్లు, ఉప్పలంచి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341